విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 07 సెప్టెంబరు 2024 8 పేజీలు

జిల్లాలో వరద పరిస్థితిపై సీఎం ఆరా

కొల్లేరు, గోదావరి వరద పరిస్థితులపై టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెట్రిసెల్వితో సమీక్ష

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో కొల్లేరు, గోదావరి వరద ప్రభావ తాజా పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వివరించారు. శుక్రవారం జిల్లాలో వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎగువ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో బుడమేరు తదితరాల నుంచి వచ్చిన వరదనీరు

కొల్లేరులో కలుస్తున్నదని తద్వారా కొల్లేరు ప్రాంతంలో వరద పోటుచేసుకుంటుందన్నారు. జిల్లాలో గోదావరి వరద తగ్గుముఖం పడుతున్నప్పటికీ సహాయ పునరావాస కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం పూర్తిగా నిమగ్నమైందని వివరించారు. బుడుమేరు మూలంగా కొల్లేరులో ప్రభావం చూపుతున్న వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెలీకాప్టర్ లో ఏరియల్ సర్వేచేసి కొల్లేరు చుట్టుపున్న గ్రామాల స్థితిని పరిశీలించారు.

వరద బాధితులను ఆదుకోవాలి

సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: తుఫానులు,వరదలతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు విరివిగా విరాళాలిచ్చి సహకరించాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. సీపీఐ ఇచ్చిన రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా శుక్రవారం భీమవరం పట్టణంలో వరద బాధితుల సహాయార్థం సీపీఐ ఆధ్వర్యంలో నిధి సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ బుడమేరు వాగుకు గండ్లుపడి వందేళ్ల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో విజయవాడను ముంచెత్తాయ న్నారు.వరదల కారణంగా విపరీతంగా ఆస్తి నష్టం,ప్రాణ నష్టం వాటిల్లిందన్నారు.లక్షలాది మంది ప్రజలు సర్వస్వాన్ని కోల్పోయి కట్టుబట్టలతో దిక్కుతోచని స్థితిలో బాధితులు

మిగతా 2లో

వరద బాధితులకు సీపీఐ అండ

బియ్యం, ఉల్లిపాయలు, బంగాళదుంపలు సేకరిస్తున్న జట్ల సంఘం

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం :విజయవాడ వరద బాధితులు కన్నీరు మున్నీరై ఆకలితో అలమటిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పిలుపుమేరకు శుక్రవారం వరద బాధితులకు అండగా సీపీఐ విరాళాలు సేకరణ చేపట్టింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు అండగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గత ఐదు రోజులుగా సిపిఐ రాష్ట్ర నాయకత్వం మంచినీరు నుండి అనేక వస్తువులు, సామాగ్రి వరద బాధితులకు అందిస్తున్నదని తెలిపారు. విరాళాలు, ఇతర వస్తువులు సేకరించి 8వతేదీ ఆదివారం

మిగతా 2లో

సాగునీటి వ్యవస్థపై కార్యాచరణ

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నిర్ణయం

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఏటా పంటలకు ఎదురవుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా సాగు నీటి వ్యవస్థలపై ఆక్రమణలు తొలగించి ఆధునీకరించే సమగ్ర కార్యాచరణ రూపకల్పనకు జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్ణయించింది. శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం కాకినాడ జడ్పీ సమావేశ హాలులో చైర్మన్

విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన రాముడు, శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు, అనపర్తి, రాజానగరం, కాకినాడ రూరల్, మండపేట, జగ్గంపేట శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరాముడు, పంతం నానాజీ, వేగుళ్ళ

మిగతా 2లో

సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర - పిఠాపురం : ఇటీవల తుపాను కారణంగా వరదల ప్రభావానికి గురైన విజయవాడ వరద బాధితులకు తమ వంతు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కే బాదకొండ పిలుపునిచ్చారు. పట్టణ సీపీఐ కార్యదర్శి సాకా రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా బోడకొండ పాత్రికేయులతో మాట్లాడుతూ విజయవాడ

మిగతా 2లో

- రైతుల వద్దకే శాస్త్రవేత్తలు, అధికారులు
- రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం
- నూతన విధానంతో మేలు
- 10 నుండి ప్రారంభం

పొలం పిలుస్తోంది...

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: అతివృష్టి, అనావృష్టితో ఏటా పంటను అన్నదాత నష్టపోతూనే ఉన్నారు. సరైన సూచనలు లేక అధిక పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో గత ప్రభుత్వ లోపాలు సవరిస్తూ, నిర్లక్ష్యాన్ని సరిదిద్దుతూ కూటమి ప్రభుత్వం 'పొలం పిలు 'స్తోంది'పేరుతో రైతు ముందుకొస్తోంది.శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన,పట్టు పరిశ్రమ, సేంద్రీయ, మార్కెటింగ్ అధికారులు పొలంబాట పట్టాలని నిర్దేశం చింది. వీరంతా అన్నదాతను కలిసి సాగు కష్టాలు తెలుసుకోవడమే కాక దిగుబడి పరిస్థితులపై అవగాహన కల్పిస్తారు. ఖరీఫ్,రబీల్లో చెరో నాలుగు నెలలు ఈ కార్యక్రమం కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు. వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహించేలా ఆదేశాలిచ్చారు.

రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం

పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నిధులు కేటాయింపు, ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టింది. పంట దిగుబడి తగ్గటానికి కారణాలు విశ్లేషించడం, సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డులు పంపిణీ, తుంపర, బిందు సేద్యం దిశగా ప్రోత్సహించడం చేస్తారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ, రైతు మిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాలు ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పిస్తారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 11 శాఖల సేవలు వినియోగించుకోవాలని, ప్రజాప్రతినిధులను ఇందులో భాగ స్వామ్యం చేయాలని, ప్రభుత్వం నిర్ణయించి ంది.

నూతన విధానంతో మేలు

గతంలో రైతులకు పంట దిగుబడి అందించేలా పలు పథకాలను అమలు చేసినప్పటికీ సక్రమంగా నిధులు విడుదల చేయక `పోవడం, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడం కారణంగా రైతులకు నష్టమే మిగిలింది. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు మేలు జరిగేలా పకడ్బం దీగా కార్యక్రమం అమలు దిశగా చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం నిధులు కేటాయించింది. ప్రతి శాఖాధికారి రైతు వద్దకు వెళ్లి పంట

మిగతా 2లో

సీఎం సహాయ నిధికి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విరాళం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 లక్షల9వేల 316 విరాళం అందించింది. శుక్రవారం ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని కలిసి సంబంధిత చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వి. ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి దగ్గరనుంచి ప్రతిఒక్కరూ బాధితులకు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయక మన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని సీనియర్ సిటిజన్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఉపాధ్యక్షులు వి.నారాయణరావు,సెక్రటరీ డి. భాస్కరరావు, జాయింట్ సెక్రెటరీ బి. నారాయణ, సభ్యులు వి. శేషగిరిరావు,కె. అమరేశ్వరరావు,టి. రామకృష్ణా రావు, తదితరులు ఉన్నారు.

గుండేరుపై రాకపోకలు నిలిపివేత

విశాలాంధ్ర-లింగపాలెం: ఆశన్నగూడెం నుంచి కళ్ళచెరువు వెళ్లే మార్గంలో గుండేరు కాలువపై ఉన్న వంతెన ప్రమాదంగా ఉండటంతో ఈ మార్గంలో రాక పోకలు నిలిపివేసి నట్లు రహదారులశాఖ ఈఈ కిషోర్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ వంతెన గతంలోనే కూలింది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ద్విచక్ర వాహన దారులు రాకపోకలు సాగి స్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలవలో నీరు ప్రవహించడంతో పూర్తిగా రాకపోకలు నిలిపివేసినట్లు ఈఈ తెలిపారు. ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడంతో లింగపాలెం, కె.కోట మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మూడు నాలుగు కిలోమీటర్లు వెళ్లాల్సిన గ్రామాలకు 20 నుంచి 30 కిలోమీటర్లు చుట్టూ తిరిగివెళ్లాల్సి వస్తున్నది. కొత్త వంతెన నిర్మాణం కోసం ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

వరద బాధితులకు శ్రీకోదండ రామ ఆటో యూనియన్ నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-చాట్రాయి: రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపుతో చాట్రాయి మండలం చనుబండ గ్రామం నుండి శుక్రవారం 130 కేజీల బియ్యం 20 కేజీల కందిపప్పును నూజివీడు మంత్రి కార్యాలయం నుండి విజయవాడ నగరంలో వరద బాధితులకు పంపిణీ నిమిత్తం పంపించారు. విజయవాడలో ప్రకృతి సృష్టించిన విలయానికి స్పందించిన రాష్ట్రమంత్రి పార్థసారథి తన సొంత నగదుతో 3 వేల మందికి అల్పాహారాన్ని అందించిన స్ఫూర్తితో తాము కూడా బాధితులకు బాసటగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆటో యూనియన్ నాయకులు తెలిపారు.

టీకేఎమ్ ఆధ్వర్యంలో టయోటా సమగ్ర పరిష్కారాలకు టీ కేర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఏలూరు: అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అధిగమించాలనే దాని నిరంతర ప్రయత్నంలో భాగంగా , టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) కస్టమర్‌లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్ ని పరిచయం చేసిందని టికేయం ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే, "టీ కేర్" , కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచ దానికి మరియు దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుంద న్నారు. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్‌సేల్స్ వరకు ప్రతిదానిని కవర్ చేస్తూ, టి కేర్ ఈ ఆఫర్‌లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుందన్నారు. టీ డెలివరీ లో ట్రక్కుల ద్వారా కొత్త కార్ డెలివరీ, టి గ్లాస్ ద్వారా సమగ్రమైన కార్ డిటైలింగ్ సేవలు, టి వెబ్ పేరుతో టొయోటా వాహనాలను కొనుగోలు చేయడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, టి అసిస్ట్ ద్వారా 5 సంవత్సరాల పాటు 24/7 రోడ్‌సైడ్ సహాయాన్ని అందించడం, టి సెక్యూర్ తో అదనపు 2 సంవత్సరాల పాటు పొడిగించిన వారంటీతో, మనశ్శాంతిని అందిస్తుంది. టి స్మైల్ తో తక్కువ ఖర్చుతో కూడిన ప్రీ పెయిడ్ మెయింటెనెన్స్ ప్యాకేజీ, టి సాథ్ సర్వీస్ పార్ట్స్ సకాలంలో అందజేసి కస్టమర్‌కు చేరువయ్యేలా, టి చాయిస్ విలువైన కస్టమర్‌కు బహుళ సేవా భాగాల ఎంపిక, టి ఇన్‌స్యూర్ ఉపయోగించిన కార్ల విక్రయం సమయంలో, యూజ్డ్ కార్ల ఫైనాన్సింగ్, టి స్పర్శ్ ద్వారా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి, టి సెర్వ్ తో మల్టీబ్రాండ్ కార్ సర్వీస్ నెట్‌వర్క్ లాంటివి ఈ కొత్త కార్యక్రమం పై టొయోటా కిర్లోస్కర్ మోటర్ చేపడుతుందని చెప్పారు.

కార్యాచరణ

(1వ పేజీ తరువాయి)

జోగేశ్వరరావు, జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు సభకు స్వాగతం పలుకగా, తొలుత జడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు నేతృత్వంలో జడ్పీ పిసి సభ్యులు అందరూ తమకు గడిచిన 21 నెలలుగా గౌరవం వేతనం చెల్లించడం లేదని, ప్రతి జడ్పీ సమావేశంలోను ఈ విషయమై కోరుతున్నా, ఇదిగో చెల్లిస్తాం, అదిగో చెల్లించేస్తాం అని చెబుతున్నారే తప్ప ఒక్క పైసా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సుదూర మండలాల నుండి సొంత ఖర్చులతో సమావేశాలకు హాజరవుతున్నామని గౌరవం వేతనాల చెల్లింపుపై జడ్పీ సిఈఓ స్పష్టమైన ప్రకటన చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దీనిపై జడ్పీ సిఈఓ వివరణ ఇస్తూ సభ్యుల గౌరవం వేతనాలు చెల్లించేందుకు గ్రాంట్ విడుదలైందని, ట్రెజరీలో బిల్లు పెట్టామన్నారు. నిధులు విడుదలైతే బిల్లు క్లియర్ అవుతుందని సిఎఫ్ఎంఎస్‌లో వస్తోందని, అందువల్లే చెల్లింపులు జాప్యం అవుతున్నాయని తెలిపారు. సభ్యులకు గౌరవం వేతనాలు ఆలస్యం లేకుండా సభ తీర్మానం ద్వారా జడ్పీ జనరల్ ఫండ్ నుండి చెల్లించాలని, రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్ సూచించారు. ఈమేరకు సభ తీర్మానం చేస్తే దాన్ని ప్రభుత్వానికి నివేదించి ఆమోదం కోరతామని, తనకు ఒక వారం రోజులు గడువు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సభ్యులకు తెలిపారు. ఇందుకు సంతృప్తి చెందని సభ్యులు నిరసనగా వాక్ అవుట్ చేసేందుకు సిద్ధం కాగా, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, బత్తుల బలరాముడు వారిని సముదాయించి, వారి అసంతృప్తి న్యాయమైనదేనని, 21 నెలల పాటు ఓపిక పట్టిన సభ్యులు కలెక్టర్ సమస్య పరిష్కారానికి అడిగిన వారం రోజులు వేచి చూడాలని, నిరసన విరమించాలని కోరారు. అనంతరం సభ యధావిధిగా కొనసాగగా, చేపట్టిన అజెండా చర్చల్లో వ్యవసాయ శాఖ జేడి ఇటీవలి భారీ వర్షాల కారణంగా ముంపుకు లోనైన పంట నష్టాల సర్వేను ఈనెల 10 నుండి చేపట్టి 18వ తేదీనాటికి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి నివేదించనున్నామని సభ్యులకు తెలియజేశారు. గోదావరి బ్యారేజి, ఏలేరు రిజర్వాయర్లలో నీటి స్థాయి, దిగువకు విడుదల చేస్తున్న నీటి పరిమాణాల గురించి ఇరిగేషన్ ఎస్ఈ బి. శ్రీనివాసరావు సభకు వివరించారు. సాగునీటి వ్యవస్థ ఆధునీకరణ పనుల ప్రతిపాదనల్లో స్థానిక ఎమ్మెల్యేల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని, ఇందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కోరగా ఇదే తరహాలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యేలు కోరారు.

డీఆర్డిఏ చర్చల్లో 2018-19 మార్కెటింగ్ సీజన్లో రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు జరిపిన మండల సమాఖ్యలకు కమీషన్ సొమ్ము చెల్లింపు పెండింగ్ అంశంపై సభ్యులు వివరణ కోరగా, సదరు అంశాన్ని పరిశీలించి సభ్యులకు తెలియజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలకు సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఫలవంతమైన చర్చకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు జడ్‌పి చైర్మన్ వేణుగోపాల రావు ధన్యవాదాలు తెలియజేశారు.

పొలం పిలుస్తోంది

(1వ పేజీ తరువాయి)

పరిశీలనతో పాటు, లోపాలు గుర్తిస్తారు. అధికారులు రైతుల వద్ద సేకరించిన వివరాలు రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలిస్తారు. దీనివల్ల రైతులకు మేలు కలుగుతుంది.

సద్వినియోగం చేసుకోవాలి

పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఉపయుక్తంగా ఉంటుంది. పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచే దుకు తోడ్పడుతుంది.

ఆధునిక సేద్యంపై ఏ విధంగా అడుగులు వేయాలో తెలుస్తుంది. వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు అంతా ఇందులో పాల్గొంటారు. రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు.

విరాళాల సేకరణ

(1వ పేజీ తరువాయి)

ప్రజలు వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకోవడానికి విరాళాలు సేకరణ చేపట్టినట్లుగా వివరించారు. సామాన్యుల నుంచి వ్యాపార విద్యారంగం, వైద్యరంగం, మున్సిపాలిటీ అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కేశవరం అప్పలరాజు, పెదిరెడ్ల సత్యనారాయణ, మేకల సుబ్బారావు, చెరుకూరు గణపతి, పెదిరెడ్డి అర్జున్ రావు, మరగల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అండ

(1వ పేజీ తరువాయి)

విజయవాడకు ఇక్కడ నుండి వ్యాన్ బయలు దేరుతుందని ఎవరైనా దాతలు ఇవ్వాలనుకుంటే రాజమండ్రి సీపీఐ కార్యాలయానికి రావాలని మధు కోరారు. ఈ విరాళాల సేకరణకు కృషి చేసిన జట్లు సంఘం అధ్యక్షులు కె. రాంబాబు, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావుకు మధు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సప్ప రమణ, కే జ్యోతి రాజు, కే శ్రీనివాస్, తోట లక్ష్మణ్, టి. నాగేశ్వరరావు, కొండవతి, పి. దేవుడు, బాబు వెంకటరావు, దుర్గాప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోవాలి

(1వ పేజీ తరువాయి)

సహాయం కోసం ఎదురు చూస్తున్నార న్నారు.మానవతా దృక్పథంతో ప్రజలు తమకు తోచిన రీతిలో సహకారం మందించి బాధితు లను ఆదుకోవాలని భీమారావు కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్,సికిలే పుష్పకుమారి, జిల్లా సమితి సభ్యులు కోన గొల్లయ్య, కొడవర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు మళ్లింపు పనులు

విశాలాంధ్ర-లింగపాలెం: యడవల్లి పంచాయతీలోని పడమట ఎస్సీ కాలనీలో వరద నీరు ప్రవహించి నీరు నిల్వ ఉండటంతో వీటిని తొలగించే పనులు చేపట్టారు. సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ జయరాజ్, పంచాయతీ కార్యదర్శి పాపయ్య ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు. వర్షపు నీరు నిలవ లేకుండా తూరలు వేయించి వర్షం నీటిని మళ్లించారు.వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలలో, గ్రామంలో పారిశుద్ధ్యపు పనులు మొదలుపెట్టారు. వ్యాధులు సోకకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు.

వినాయక విగ్రహాలకు డిమాండ్

విశాలాంధ్ర-లింగపాలెం: వినాయక విగ్రహాలకు ఈ ఏడాది డిమాండ్ అధికంగా ఉంది. ధర్మాజీగూడెం కేంద్రంగా చేసుకొని వినాయక విగ్రహాలు విక్రయాలు భారీగా జరుగుతున్నాయి. లింగపాలెం, పెదవేగి, ముసునూరు మండలాలకు చెందినవారు ధర్మాజీ గూడెం నుంచి విగ్రహాలు కొనుగోలు చేసి తీసుకెళ న్నారు. గ్రామ,గ్రామాన వినాయక విగ్రహాలు ఏర్పాటుకు సన్న హాలు చేసుకోవడంతో గ్రామాలలో సందడి మొదలైంది. వినాయక ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అల్లర్లు అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న తమ సిబ్బందితో ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

గుంట పూడ్చివేత

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర- లింగపాలెం: లింగపాలెం ప్రధాన రహదారిపై పడిన గుంటను పూడ్చారు. గుంటపడటం వల్ల ప్రమాద కరంగా ఉందని, రాకపోకలకు అంతరాయం వాటిల్లుతుందని విశాలాంధ్రలో ఇటీవల ప్రచురించిన కథనంపై రహదారుల శాఖ అధికారులు స్పందించి గుంటను పూడ్చారు. దీంతో ప్రయాణికులు ఊరట చెందుతున్నారు.

ముసునూరు మండలంలో ఉపాధ్యాయుల సర్దుబాట్లు

విశాలాంధ్ర -ముసునూరు: మండలంలో కొన్ని పాఠశాలల్లో అధికంగా ఉన్న ఉపాధ్యాయులను, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు కేటాయించడం ద్వారా మండల వ్యాప్తంగా విద్యార్థులకు ఉత్తమ విద్య అందుతుందని ఎంఈఓ బివిఎస్ సుబ్బారావు తెలిపారు. మొత్తం తొమ్మిది మంది ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించి వివిధ పాఠశాలలకు సర్దుబాటు చేశామన్నారు. ఈ క్రమంలో టి. రత్నకుమార్‌ను గుడిపాడు ఆర్ సి ఎం పాఠశాలకు, ఎ. మంజులదేవిని గోపవరం పాఠశాలకు, ఎస్. విష్ణువర్ధన్‌రావును హరిచంద్ర పురం పాఠశాలకు, పి. విశాలాక్షిని కొర్లగుంట పాఠశాలకు, జి. రవికుమార్‌ను వెంకటాపురం పాఠశాలకు, ఎ.శ్రీకాంత్ ను చింతలవల్లి పాఠశాలకు, జి. వెంకటరత్న , ఎన్ సౌజన్యలను గోగులంపాడు పాఠశాలకు, పిజె.ప్రభాకర్‌ను సూరేపల్లి పాఠశాలకు నియమించినట్టు తెలిపారు.

వరద బాధితులకు సహాయం

విశాలాంధ్ర-భీమవరం: ఆపత్కాల సమయంలో మేమున్నామని ముందుకు వస్తున్న దాతలకు కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నా మని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. పశ్చిమగోదావరి

జిల్లా వాసులు గత ఐదు రోజులుగా పెద్ద మనసును చాటుతూనే ఉన్నారు అనడంలో సందేహం లేదు. భీమవరం మండలం పెద్ద అమిరం స్వామి వివేకానంద సేవాసమితి అధ్యక్షులు వేగిరాజు శివ వర్మ రూ.5 లక్షలు,పూర్వ జిల్లావాసి ప్రస్తుతం హైదరాబాద్ లోని శ్రీగోపికృష్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కనుమూరి గోపాల రాజు రూ.5 లక్షలు చెక్కులను వారి సహాయకులతో జిల్లా కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విజయవాడలో వచ్చిన ఆకస్మిక వరదల నుండి ప్రజలను ఆర్థికంగా, మానసికంగా ధైర్యాన్ని కలిగించేందుకు దాతల సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

మట్టితో విగ్రహాలు తయారీ చేసిన విద్యార్థులు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం ఉప్పాక పాడులో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పర్యావరణానికి హాని కలగకుండా విద్యార్థులచేత మట్టి గణపతులు తయారు విధానాన్ని స్మార్ట్ టి.వి ద్వారా చూపించి వారికి శుక్రవారం నేర్పించారు.

ఉపాధ్యాయులు అల్లు శ్రీను, శ్రీదేవి మాట్లాడుతూ రసాయనాలు గణపతులు నిమజ్జనం చేయునపుడు నీటిలోని జీవులకుహాని కలుగుతుందన్నారు. మట్టి గణపతులే మహాగణపతులుగా భావించి అందరూ మట్టి విగ్రహాలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాకా రత్న కుమారి, ఉన్నీషా పాల్గొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయుడు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు.

నిత్యావసర సరుకుల కిట్లు అందజేత

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం నూజివీడు పట్టణ నెహ్రూపేట యువజన సంఘం ధాత్రుత్వాన్ని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర

సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అభినందించారు. ఆపద సమయంలో తోటివారికి అండగా నిలవడం స్ఫూర్తిదాయకమన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర మంత్రి అందించిన స్ఫూర్తితో నెహ్రూపేట యువజన సంఘం ద్వారా 150 కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేసినట్లు యువజన సంఘం యువత తెలిపారు. ఒక్కో కుటుంబానికి 5 కేజీల బియ్యం, కేజి పంచదార, కేజి ఉల్లిపాయలు, కేజి సేమియా, కేజి వంటనూనెతో కలిపిన కిట్లను అందజేసినట్టు తెలిపారు.

పెనుగొండ జడ్పీ స్కూల్ సహాయం

విశాలాంధ్ర-భీమవరం: విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయంగా పెనుగొండ మండలం సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,



సిబ్బంది రూ.20 వేల చెక్కును భీమవరం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగమణికి డీఈవో జి.నాగమణి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.వి.వి ప్రసాద్, తదితరులు శుక్రవారం అందజేశారు.

బుడమేరు స్థితిగతులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర-ఏలూరు: కొల్లేరులోకి బుడమేరు వరద నీటి ప్రవాహం నేపథ్యంలో అందుకు సంబంధించిన స్థితిగతులపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్షించారు. బుడమేరు వరద ప్రభావంతో కొల్లేరులోకి నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున, అందుకు సంబంధించిన తీసుకోవల్సిన చర్యలపై, సమీక్షిస్తూ బుడమేరు ఏఏ ప్రాంతాల ద్వారా ప్రవహించి కొల్లేరు సరస్సులో కలుస్తుందో మ్యాప్ ద్వారా పరిశీలించి అవసరమైన ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేశారు. డ్రోన్ ద్వారా ఇందుకు సంబంధించిన

స్థితిగతులను చిత్రీకరించాలని సూచించారు. కృష్ణాజిల్లా మైలవరం ప్రాంతం నుంచి బుడమేరు విజయవాడ పరిసర ప్రాంతాలను కలుపుకొని పెదపాడు మండలం వడ్డిగూడెం శివారు ప్రాంతంలో కొల్లేరులో కలుస్తుంది. సమీక్షలో ఇరిగేషన్ ఎస్ఇ సిహెచ్ దేవప్రకాష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం అమలుకు సూచనలు అందించండి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మెను అమలుకు నిర్దిష్టమైన సలహాలు, సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మెను అమలు వర్క్ షాప్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు పోషకాహార విలువలతో కలిగిన మధ్యాహ్న భోజనం అందించాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మెనూపై అభిప్రాయాలను కోరినట్టు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఒక మెనూ సూచించడం జరిగిందని, దానిలో

మార్పులు, చేర్పులకు నిర్దిష్టమైన సూచనలు సలహాలు అందజేయాలన్నారు. పాఠశాలలోని అందరు విద్యార్థులు తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం తినేలా మెనూ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.వర్క్ షాప్ లో జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి, వైద్య ఆరోగ్యశాఖ పిఓ ఆర్.బి.ఎస్.కె ఇన్చార్జి డా.సిహెచ్.భావన, ఉద్యానవన శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారినా పాలన తీరు మారలేదా?

కబ్జా అయిన ప్రభుత్వ భూమికి విముక్తి కలిగేనా?

విశాలాంధ్ర - చాట్రాయి : ప్రభుత్వం మారినా పరిపాలన తీరు మారలేదు. కృష్ణారావుపాలెం లో వైసీపీ పాలనలో కబ్జా అయిన ప్రభుత్వ భూమికి ఇకనైనా విముక్తి కలుగుతుందా....? లేదా....? వైసిపి ప్రముఖ నేత అండదండలతో ప్రభుత్వ భూమి పూర్వపు స్మశాన వాటికను నూజివీడుకు చెందిన ఒక వ్యక్తి ఆక్రమించుకొని తీగరాయి వేసుకున్నా పట్టించుకునే వారే లేకుండా పోతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో ఉన్న చాట్రాయి మండలం కృష్ణారావుపాలెంలో విజయవాడ సత్తుపల్లి ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ భూమిని నూజివీడుకు చెందిన ఒక వ్యక్తి అప్పట్లో అధికార పార్టీ నాయకులను,అధికారులకు వశపరచుకొని లక్షలాది రూపాయల లంచాలు ముట్టజెప్పి 25 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి అనుకున్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ముళ్ళ తీగ వేసి సాగు చేసుకుంటున్నా గ్రామస్తులు స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామంలో మచ్చ ప్రవీణ్ అను వారికి సర్వే నెంబర్లు 51-8 ,51-7, 51-6,లలో సుమారు 5 ఎకరాల 40 సెంట్లు భూమి వుంది.ఆ భూమి

లోపలికి వెళ్ళడానికి దారి లేదు.దాని పక్కన మెయిన్ రోడ్డు పక్కన షుమారు 75 సెంట్ల ప్రభుత్వ భూమివుంది. దానిలో గతంలో స్మశాన వాటిక వుండేది. సర్వే నెంబర్ 51/9 వుంది. చాట్రాయి తహసిల్దార్ జగన్నాథరావు పని చేసిన కాలంలో 25మంది పేదవాళ్ళకు ఇళ్ళ స్థలాలు లే అవుట్ కు ఒక ప్రయత్నం జరిగింది. ఇదే భూమిని గ్రంథాలయం కట్టడం కోసం,ప్రభుత్వ హాస్పటల్ భవన నిర్మాణ కోసం పరిశీలించారు. ఆతరువాత అదే భూమిని కబ్జా చేస్తే అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారా అని పెద్ద ఎత్తున అప్పట్లో చర్చలు జరిగాయి. తహశీల్దారు విశ్వనాథరావు వచ్చిన తరువాత పలువురు ఫిర్యాదు చేయగా, మండల సర్వేయరు, వీఆర్వో లతో కలిసి పరిశీలించి ప్రభుత్వ భూమి అని నిర్ధారించారు. ఆతర్వాత చర్యలు తీసుకోలేదు. ఇకనైనా అధికారులు జోక్యం చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-టి.నరసాపురం: అడవులను పరిరక్షించుకోవడం అందరి బాధ్యతని బంజారా బజరంగీ భేరి సంఘం మండల నాయకులు భుక్యా బిగనాధం అన్నారు.టి నరసాపురం పంచాయతీలోని కృష్ణాపురం అడవుల్లో బంజారా బజరంగీ భేరీ

సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విత్తనాలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులను పరిరక్షించుకునే ఉద్యమంలో భాగంగా పలు రకాల విత్తనాలు చల్లే కార్యక్రమం చేపట్టామన్నారు. జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కృష్ణాపురం అడవుల్లో లక్ష విత్తనాలు చల్లే కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. కోశాధికారి రవి నాయక్ మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులకు తిరిగి పూర్వవైభవం తీసుకురావడానికి బంజారా బజరంగీ భేరి సంఘం కృషి చేస్తుందని అన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించ నున్నట్లు భీమవరం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఎం.ఏ.సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన భీమవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్లో అన్ని సివిల్ కేసులు,

రాజీకదగ్గ క్రిమినల్ కేసులు, చెక్కు బాకీ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, మనోవర్తి, గృహహింస కేసులు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ మొండి బాకీ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం ప్రతీ కోర్టులో ఒక న్యాయమూర్తి, ఒక న్యాయవాది సభ్యునితో బెంచ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నాలుగు బెంచ్ లు పనిచేస్తాయని ఆయన వివరించారు.

ముగ్గురు విద్యార్థినులకు గీతా స్కాలర్షిప్

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థినిలుచే ఏర్పాటుచేసిన గీత స్కాలర్షిప్ ను ఈ ఏడాది ముగ్గురు విద్యార్థినులకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు చొప్పున అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణం రాజు అన్నారు. కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు మాట్లాడుతూ తమ

కళాశాల ప్రారంభంలో ఇంగ్లీష్ అధ్యాపకురాలుగా పనిచేసిన గీతా రాజ్ జ్ఞాపకార్థం అమెరికా, జర్మనీ దేశాల్లో స్థిరపడిన 1984 - 1987 బ్యాచ్ లకు చెందిన విద్యార్థినిలు కొంత శాశ్వత నిధి ఏర్పాటు చేసి ప్రతి ఏటా ముగ్గురు విద్యార్థినులకు గీతా రాజ్ పేరిట కళాశాల అల్యూమిని అసోసియేషన్ ద్వారా గీతా స్కాలర్షిప్స్ అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో పారితోషికం పొందిన విద్యార్థినిలు జి.వి.ఆర్ శ్రీదేవి, కె.భాను, ఎన్.ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలతో నిరూపించుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: సృజనాత్మకమైన ఆవిష్కరణలతో విద్యార్థులు తమను తాము నిరూపించుకోవాలని ఐఐటి మద్రాస్ టెన్ ఎక్స్ టీం ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ప్రగతీష్ పిలుపు నిచ్చారు. విష్ణు

ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న స్పార్క్ ట్యాంక్ 2024 శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తులను వెలికి తీయడానికి ఇటువంటి వేదికలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరాజు,, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీలక్ష్మి, డీన్స్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఆర్.ఎస్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-నరసాపురం: సీపీఎం సీనియర్ నాయకుడు రుద్రరాజు సత్యనారాయణ రాజు మృతికి నర్సాపురం ఏరియా సిపిఐ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆయన మృతదేహానికి చించినాడలో పూలమాల

వేసి నివాళులు అర్పించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు,సిపిఐ మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్,సిపిఐ పట్టణ కార్యదర్శి ఆరేటీ మృత్యుంజయ రావు,దొంగ పూర్ణ చంద్ర రావు,నగళ్ళ భాస్కరరావు, సానబోయిన ఫణిరాజు,పి. ప్రతాప రాజు,తదితరులు నివాళులర్పించారు.

రాష్ట్రస్థాయిపోటీలకు కైకరం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్రాహ్మణగూడెంలో జరిగిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఉంగుటూరు మండలంకైకరం హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక

య్యారు. బ్యాడ్మింటన్ జిల్లా స్థాయిలో విజయం సాధించి న వారు రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయులు జి ప్రసాదరావు తెలిపారు. బాలురు అండర్-16 విభాగంలో వండారు నాగ సాయి పవన్ కుమార్, బాలికల అండర్-16 విభాగంలో గాలింకి లావణ్య ఎంపికయ్యారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు అన్నవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడతారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

వైసీపీ సూర్య బలిజ రాష్ట్ర అధ్యక్షులుగా త్యాగరాజ

విశాలాంధ్ర - గణపవరం: వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల నుండి రాష్ట్ర అధ్యక్షులుల గురువారం సాయంత్రం జరిగిన నియామకాలలో భాగంగా ఏలూరు జిల్లా జిల్లా గణపవరం గ్రామా నికి చెందిన శెట్టి త్యాగరాజా ను వైయస్సార్ పార్టీ అనుబంధ విభాగంలో సూర్య బలిజ సామాజిక వర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినట్లు త్యాగ రాజా శుక్రవారం

తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - కామవరపుకోట : గణేష్ ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా జరుపు కొని, అందరికీ ఆదర్శంగా నిలవాలని తడికలపూడి ఎస్.ఐ. పి.చెన్నారావు అన్నారు. శుక్రవారం కామవరపుకోటలోని గణేష్

మండపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. చెన్నారావు మాట్లాడుతూ పోలీసు వారి నిబంధనల ప్రకారం ఉత్సవాలను నిర్వహించాలన్నారు. అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలన్నారు. మండపాల్లో 24 గంటలు ఒక వ్యక్తి కచ్చితంగా ఉండాలని సూచించారు. ఎవరికీ ఆటంకాలు కలగకుండా చూసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.

చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్, పాన్ ఇండియా ఆర్గనైజేషన్ వితరణ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్, పాన్ ఇండియా ఆర్గనైజేషన్ విశాఖ పట్నం, విజయవాడ ఎన్టీఆర్ జిల్లా వరద బాధితుల సహాయార్థం 500 దుప్పట్లు, 300 బెడ్‌షీట్‌లు,500 బేబీ స్లీపింగ్ ప్యాక్‌లు,6వేలు శానిటరీ న్యాప్కిన్ లను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జిల్లా ఎస్.పి. కె. ప్రతాప్ శివకిషోర్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ రీజనల్ మేనేజరు ఎన్. సుబ్బలక్ష్మి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పలు పరిశ్రమలు చేయూత

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2.5 లక్షల విరాళాలు

విశాలాంధ్ర-ఏలూరు: విజయవాడ వరద బాదితుల సహాయార్థం ఆగిరిపల్లి మండలం అడవినెక్కలంలోని కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం వారి ఉద్యోగుల తరపున రూ.2 లక్షలు చెక్కును, ఉంగుటూరు మండలం చేబ్రోలులో ఉన్న సోరింగ్ స్పిరిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం రూ.50వేలు, చెక్కును ముఖ్య మంత్రి సహాయ నిధికి శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. దాత్రిరెడ్డి వారిని కలిసి అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ వరద భాదితులను ఆదుకోవ డానికి ముందుకు వస్తున్నప్రతి ఒక్కరిని అభినందిస్తూ కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్, సోరింగ్ స్పిరిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్య ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు వి. ఆదిశేషు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్.త్రినాధరావు, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఏ.శ్రీనివాస్ సమక్షంలో అందజేశారు.

పారిశుధ్య కార్మికులతో 'మొబైల్ టీం' ఏర్పాటు

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: పారిశుధ్య నిర్వహణలో ఏలూరు జిల్లా కొత్తతరహా కార్యక్రమానికి నాందిపలికింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా పారిశుధ్య కార్మికులతో మొబైల్ టీం ఏర్పాటు చేసి జిల్లాలో అవసరమైన చోట కార్మికుల సేవలను వినియోగించుకునేలా ప్రణాళికలు తయారు చేసి పారిశుధ్య నిర్వహణ జిల్లా వ్యాప్తంగా జరుపనున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ప్రయోగాత్మకంగా జిల్లాలో అమలు చేయనున్న మొబైల్ పారిశుధ్య కార్మికుల టీంలో 13 మంది సభ్యులు ఉంటారని వారిలో ఒక శానిటరి సూపరవైజరుతో పాటుగా 02 ఎలక్ట్రీషియన్లు, 02 ప్లంబర్లు, 02 ట్యాంక్ ఆపరేటర్లు, 06 శానిటేషన్ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్ ఉంటారు. జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస

విశ్వనాధ్ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించనున్న పారిశుధ్య కార్మికుల మొబైల్ టీం సభ్యులు అత్యవసర సమయంలో జిల్లాలో ఉన్న 5 వందల 47 గ్రామాలలో సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో అనేక గ్రామాలు నీట మునిగాయని ఆ గ్రామాలలో పారిశుధ్య కార్మికుల మొబైల్ టీం సేవలు వినియోగంలోకి తేనున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.

న్యాయవాద చట్టాన్ని సవరించాలి

విశాలాంధ్ర-నరసాపురం: బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ యాక్ట్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం నర్సాపురం బార్

అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ మాట్లాడుతూ న్యాయవాద హక్కులకు భంగం కలిగేలా న్యాయవాద చట్టాన్ని మార్పు చేసి కొత్త బిల్లు ను ప్రవేశపెట్టే చర్యలు వెంటనే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాద హక్కులు కాపా డాలని కోరారు. విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, జెనరల్ సెక్రటరీ రాంపా పుల్లజీ, కొత్తపల్లి రమేష్, కె.సోమశేఖర్, నల్లిమిల్లి జోసెఫ్, నెక్కంటి క్రాంతి కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు. న్యాయవాద హక్కులు కాపాడాలని కోరారు.

పాస్‌పోర్ట్ పోయినది

బలుసు మౌనిక, W/o. సుబ్బారావు, డోర్‌నెం.3-37, ఒ.సి కాలనీ, ఎం.నాగులపల్లి, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా , నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. **T2649068** ను ది.22.08.2024 వ తేదిన జిరాక్స్ తీయునిమిత్తం ఒక పాలిథీన్ కవరులో పెట్టుకుని మా ఇంటి వద్ద నుండి భీమడోలు సెంటర్‌కు మోటార్ సైకిల్ పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పెట్టిన కవరు జారిపడిపోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అంద చేయగలరు.

IN THE COURT OF ASSISTANT COMMISSIONER AT CHICKBALLAPUR
R.A. (Sidlaghatta) No.44/2021-22

APPELLANT
Sri. Venkatesh, S/o Muniyappa, Aged about 30 years, R/at. Hemarlahalli Village, Jangamakote Hobli, Sidlaghatta Taluk. Chickballapur District.
-V/S-
RESPONDENTS
Sri. Munishamappa and others
Respondent No. 4.
M/s Stalwart, Having is office at Flat No.204, Sita Towers, ASR Nagar, J.P. Road, Bhimavaram, Andhra Pradesh,
Represented by its partner
Sri. Mantena Praveen, Aged about 39 years, S/o Mantena Pandu Ranga Raju

DRAFT PAPER PUBLICATION

The petitioner has filed this petition against the respondents.
You the respondent No.4 is hereby directed to appear in the above said court in person or through pleader duly instructed and able to answer all material questions raising in the regular appeal or to accompanied by some person able to answer all such questions on the day of **on 30/09/2024 at 3 'O' Clock** in afternoon.
Take notice that in default of your appearance on the date before mentioned in the petition, it will be heard and determine exparte.
Give by the Hon'ble Court with seal and signature

By order
Assistant Commissioner
Chickballapur Sub-Division
Chickballapur
S.M. Murali Mohan, Advocate,
Chickballapur-562101
Advocate for appellant

కొల్లేరు లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-కైకలూరు: ఉప్పుటేరులో వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న గుర్రపుడెక్క, తూడులను యుద్ధప్రాతిపదికన శుక్రవారం సాయంత్రంలోగా తొలగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కైకలూరు మండలం సోమేశ్వరంలో శుక్రవారం ఉప్పుటేరులో వరద ఉధృతిని జిల్లా ఎస్.పి.కె. ప్రతాప్ శివకిశోర్, ఇరిగేషన్, రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఉప్పుటేరులో వరద ప్రవాహ స్థితి , గుర్రపుడెక్క ను సుమారు 500 మీటర్ల మేర డ్రోన్ల ద్వారా కలెక్టర్,ఎస్.పి. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు నుండి వరద నీరు ఉప్పు టేరు ద్వారా వెళ్లేందుకు గుర్రపుడెక్క అడ్డంకిగా ఉండడంతో వరద నీటి కారణంగా కొల్లేరు ప్రాంతంలోని పలు గ్రామా లలో వరద నీటి ముంపునుండి ఇంకా బయటకు రాలేదన్నారు. గురువారం కొంతమేర గుర్రపుడెక్కను తొలగించినప్పటికీ గుర్రపుడెక్క ఉప్పుటేరు సోమేశ్వరంలోని రైల్వే ట్రాక్ వద్ద నిలబడిపోవడంతో వరదనీటి ప్రవాహం వేగంగా సాగడంలేదన్నారు.దీని కారణంగా కొల్లేరు గ్రామాలలో వరద నీరు తగ్గడం లేదని ఈ దృష్ట్యా అత్యవ సరంగా మరిన్ని ప్రొక్లెన్లను ఏర్పాటుచేసి యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్కను తొలగించాలని ఇరిగేషన్,రోడ్లు భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎన్ఎస్.కె. ఖాజావలి , ఇరిగేషన్ ఎస్ఈ సిహెచ్ దేవప్రకాష్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా,డి.ఎస్.పి.లు డి.శ్రావణ్ కుమార్, జయసూర్య, తహసీల్దార్ ఉదయభాస్కర్, కైకలూరు రూరల్ సీ.ఐ. బి. కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

ఈ-ఫిష్ పక్కాగా నమోదు చేయాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కేశవరం గ్రామానికి సంబంధించి శుక్రవారం ఎక్కడ వరి పొలాలు ఉన్నాయో, ఎక్కడ చేపలు చెరువులు ఉన్నాయో సర్వే నెంబర్లు వారీగా జిల్లా



జాయింటు కలెక్టరు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన చేశారు. క్షేత్రస్థాయిలో కొన్ని సర్వే నెంబర్లు పరిశీలన చేయగా వ్యవసాయ భూమి, చేపలు చెరువులు ఉండడంతో మత్స్యశాఖ అధికారిపై జిల్లా జాయింటు కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 సంవత్సరంలో పొరపాటుగా ఆన్లైన్ నమోదు జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటానని జిల్లా జాయింటు కలెక్టరుకు మత్స్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. తహశీల్దారు, వ్యవసాయ, మత్స్య శాఖ అధికారులు, వీఆర్వో, సచివాలయంలోని మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్లతో టీమ్ గా ఏర్పాటుచేసి క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని, ఎక్కడ వరి పొలాలు ఉన్నాయో, చేపల చెరువులు ఉన్నాయో సర్వే నెంబర్లుతో వివాదాలకు తావు లేకుండా పూర్తిస్థాయిలో ఇ - ఫిష్ డేటాను, వరిపోలాలు డేటాను ఆన్లైన్ చేసి, ఒక సమగ్ర నివేదికను జిల్లా కార్యాలయంకు పంపాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు ఆదేశించారు. జాయింటు కలెక్టరు వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు,తహశీల్దారు వై.కె.వి.అప్పారావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషపై పట్టు సాధించాలి

విశాలాంధ్ర - కొత్తపేట : ప్రతి విద్యార్థి తెలుగు భాషపై పట్టు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక విద్యా బాల మందిర్ హైస్కూల్ విద్యార్థి చింతా విశాల్‌కి రాష్ట్ర స్థాయిలో ఎడ్యుకేషన్ స్పెషల్ విద్యారంగం పత్రిక రాజమహేంద్రవరం వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన గోదావరి తెలుగు ప్రతిభా పరీక్ష లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. విశాల్‌కి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ప్రశంసాపత్రం, మెమెంటో, మెడల్, చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూసి భాస్కరరావు, కందెరి సత్యనారా యణ, నూకపేయి శివరత్నం, పేరాల బాబ్జీ, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్ ఆర్‌కె ఆచార్యులు, కరస్పాండెంట్ అనురాధ విశాల్‌ను అభినందించారు.

"వికాస" ఆధ్వర్యంలో 9న ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ సోమవారం "మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్" కంపెనీలో యుఎస్ ఐటి బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు "వికాస" కార్యాలయం కాకినాడలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ, పిజి, 2023, 2024 సం.లలో ఉత్తీర్ణులైన స్త్రీ/పురుష అభ్యర్థులు అర్హులు. వీరికి సం.రానికి 1.80 నుండి 2.4 లక్షల జీతం + వర్కబేస్‌ను బట్టి ఇన్సెంటివ్స్ , కమిషన్ సంవత్సరానికి రూ.90వేలు మరియు వసతి, ట్రాన్స్‌పోర్టు ఉంటుంది, ఎంపికైన అభ్యర్థులు విజయనగరంలో పనిచేయాల్సి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 9వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9గం.లకు సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376111, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.వికాసజాబ్స్.కాం సంప్రదించవలెను.

మండలంలో 61 మండపాలకు అనుమతులు

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాల అనుమతులు ఒక మండల కమిటీ ద్వారా అనుమతులను జారీ చేశారు. శుక్రవారం సాయంత్రం వరకు మొత్తం 61 మండపాలలో ప్రభుత్వ విధించిన షరతుల ప్రకారం అనుమతులను జారీ చేసినట్టు డిప్యూటీ తహసిల్దార్ మూర్తి అన్నారు. మండలంలో మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, డి టి మూర్తి, ఏ ఎస్ ఐ, ఫిషరి శాఖ అధికారులు కలిసి కమిటీగా ఏర్పడి వినాయక చవితి ఉత్సవాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు జారీ చేయడం జరిగింది. నేడు ప్రారంభం అయే వినాయక చవితి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వినాయక మండపం కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు.

ఆర్టీసీ పార్శిల్ బహిరంగ వేలాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మాధవ

విశాలాంధ్ర - రాజానగరం : వినియోగదారులు సేవలు నిమిత్తం తమ డిపో పార్సిల్ కార్యాలయం నందు ఈ నెల 10న జరగనున్న ఆర్టీసీ పార్సిల్ బహిరంగ వేలాన్ని ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనీ రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మాధవ అన్నారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటనను స్థానిక విలేకరులకు శుక్రవారం విడుదల చేశారు.దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) తూర్పు గోదావరి రీజియన్ పరిధిలోని రాజమహేంద్రవరం పార్సిల్ కార్యాలయంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 10:30 గంటలకు అన్ క్లైమాడ్ , అన్ ఐడెంటిఫైడ్ పార్సిల్ బహిరంగ వేలం నిర్వహించుటకు సిద్ధం చేయమన్నారు. ఆసక్తి ఉన్న పాటదారులు సదరు బహిరంగ వేలాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం రాజమహేంద్రవరం డిపోలో సంప్రదించాలని తెలిపారు.

కోరమండల్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : సర్పవరం జంక్షన్‌లో కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ క్లబ్ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి సూచనల మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు లక్ష్మీ సృజన, మోహిని కుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, నగేష్, సుబ్బారావు, రాజా పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - పెదపూడి, అనపర్తి : గత ఐదేళ్లలో గోదావరి డెల్టా ప్రాంతంలో ఉన్న కాలువలకు పూడికలు, తూటికాడ తొలగింపు వంటి కార్యక్రమాలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కాకినాడ జీఎంసి బాలయోగి సమావేశ మందిరం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ, సర్వసభ్య సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గోదావరి జిల్లాకు తుఫాను ముప్పు ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ముంపు ప్రాంతాల్లో నష్టం వాటిల్లకుండా ముందస్తు సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు గోదావరి డెల్టాకు రూ.20 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గోదావరి జిల్లాలో ఆనుకుని ఉన్న కాలువల పూడిక తొలగింపునకు వెంటనే అధికారులు చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ భూముల్లో ఇళ్ళ పట్టాలకు అనుమతులు ఏ విధంగా ఇవ్వడం జరిగిందని ప్రశ్నించారు. ఈ అంశం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు.

జిల్లా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పంతం నానాజీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా, తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మరియు సాయి సంఘములా సమావేశంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం గురించి పంతం నానాజీ పలు సమస్యల పై చర్చించారు.

నీటి వనరుల అభివృద్ధి గురించి, ఆక్రమణకు గురైన నీటి వనరులను విముక్తి కలిగించి వాటి పై తగిన చర్యలు తీసుకుని వచ్చే వర్ష కాల సమయంలో ప్రజలకు మరియు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం గురించి ప్రజలలో పోషక విలువల పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న పోషకాహార బియ్యం గురించి వివరించాలని కోరారు. జిల్లాలో సాగుతున్న బియ్యం దొంగలపై తగిన చర్యలు తీసుకుని ఆ సమస్యను అరికట్టాలని చెప్పారు. రమణయ్యపేట, సూర్యారావు పేట, వలస పాకల,, సత్యవరం గ్రామాల ప్రజలు ఆ గ్రామాల పరిసర ప్రాంతాలలో ఉన్న ఫ్యాక్టరీల కాలుష్యం, బయటికి విడుదలయ్యే రసాయన వ్యర్థాలను అరికట్టే విధంగా తగిన చర్యలు తీసుకుని ఆ గ్రామాలకు కార్పొరేట్ స్థాయి సామర్థ్యం కలిగిన ఆసుపత్రిని నిర్మించాలని జిల్లా సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఎస్సై రవికుమార్

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలంలో వినాయక చవితి పండుగను శాంతియుతంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో, ప్రశాంతకరమైన వాతావరణంలో జరుపుకోవాలని అంగర ఎస్సై రవికుమార్ సూచించారు. మండల పరిధిలోని పలు చోట్ల ఏర్పాటు చేసే వినాయకుని మండపాలకు పోలీస్ శాఖ నుండి అనుమతులను నిర్వహణ కమిటీ తప్పక తీసుకోవా లని ఆయన అన్నారు. వినాయక చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని ఆయన వివరించారు. వినాయక చవితి ఉత్సవ మండపాల ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీ అనుమతి కోసం ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్ నెంబర్‌ను గానీ, ప్రత్యక్షంగా అంగర పోలీసులను సంప్రదించాలని అన్నారు. మండపంలలో విలువైన వస్తువులు, హుండీలపై నిర్వాహకులు భాధ్యత వహించాలని అన్నారు. పోలీస్ నిబంధనల ప్రకారం అనుమతి పత్రాన్ని మండపాలకు అతికించాలన్నారు. నిమజ్జనం సమయంలో ఊరేగింపు మార్గాన్ని, నిమజ్జనం చేసే ప్రాంతాన్ని కమిటీ సభ్యులు తెలియజేయాలని ఆయన సూచించారు. అలాగే నవరాత్రుల సమయంలో అల్లర్లతో కూడిన కార్యక్రమాలు, అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్ మేళా

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ గవర్నమెంట్ ఐటిఐలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారిచే జాబ్ మేళా నిర్వహించబడింది. సుమారు 170 మంది పాల్గొనగా 44 మందికి కెవిఎల్ గ్రూప్ కంపెనీ నందు ఉపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీనివాస్, కాలేజీ ప్రిన్సిపాల్ వర్మ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దండం హరి శేషు, స్కిల్ డెవలప్‌మెంట్ స్టాఫ్, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక కోర్టు ఆవరణములో ఈ నెల 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వి నియోగంచేసుకోవాలని ఆలమూరు ఇంచార్జ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వరరావు నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కషి చేస్తున్నదని, అందులో భాగంగానే లోక్ అదాలత్‌లు నిర్వహించి కేసులు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వాది, ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీపడే క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో చవితి ఉత్సవాలు నిర్వహించాలి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఉత్తర్వులు మేరకు, ఇంచార్జ్ డీఎస్పీ, కొత్తపేట వారి ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై శ్రీనివాసు, ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్ అధ్యక్షతన, ఆత్రేయపురం మండలంలోని 17 గ్రామాల్లో త్వరలో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాసు సూచించారు. చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని వివరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలు వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు కలగ కూడదని చెప్పారు. వినాయక చవితి పందిళ్లు ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు https://ganeshutsav.net కు గాని, ఫోన్‌నెంబర్ 7995095800 వాట్సాప్ నంబర్‌ను అనుమతి కోసం సంప్రదిస్తే మీ నంబర్ కు వచ్చే లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటిపి వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్‌ను పూర్తి చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఆధారంగా పోలీసులు విచారణ చేసి సింగిల్ విండో పద్ధతి ప్రకారం అనుమతి మంజూరు చేయనున్నట్టు తెలిపారు. అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని మండపం ఆవరణంలో అతికించాలన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు, మేర్ల శ్రీరామ చంద్రమూర్తి, కాయల జగన్నాధం, వేముల శ్రీనివాస్, గాదిరాజు రామకృష్ణం రాజు, వాడపల్లి దేవస్థాన మాజీ చైర్మన్, కరుటూరి నరసింహారావు, పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం అందజేత

విశాలాంధ్ర - ఆలమూరు : విజయవాడ వరద బాధితులకు అండగా నిలవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మూడు వాహనాలలో నిత్యావసర వస్తువులు, వాటర్ బాటిల్స్, కూరగాయలు జనసైనికులు విజయవాడ తీసుకువెళ్లారు. ఆలమూరు మండలంలోని పెద్దపళ్ల గ్రామం నుండి నిత్యావసర వస్తువులు, మడికి గ్రామం నుండి కూరగాయలు, రావులపాలెం నుండి వాటర్ బాటిల్స్ ను జనసైనికులు సమకూర్చగా బండారు శ్రీనివాస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూరపురెడ్డి సత్య, తోట స్వామి సత్య కంఠం శెట్టి చంటి, సలాది జయప్రకాష్ నారాయణ (జెపి), కొత్తపల్లి నగేష్, గారపాటి శ్రీనివాస్ చౌదరి, జూన్ప్రోలు నాగేశ్వరరావు, సయ్యపురాజు శ్రీనివాసరాజు, తోట వెంకటేశ్వర్లు, ఉంగ్రాజపు వెంకన్న, ఎర్రం శెట్టి రాము, అంబటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు : బుడమేరు పొంగి, కృష్ణానది ఉప్పొంగి వరదలతో తీవ్ర ఇక్కట్లకు గురైన విజయవాడ వరద బాధితుల సహాయార్థం మేము సైతం అంటూ ఆలమూరు మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన యువకులు కదిలారు.

గ్రామ ప్రజల సహకారంతో రూ.1 లక్ష విలువైన 9 రకాల నిత్యావసర సరుకులతో కూడిన 1000 కిట్లను రూపొందించి వాటిని బాధితులకు అందజేయడానికి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. గురువారం రాత్రి చింతలూరు ధన్వంతరి ఆలయంలో మహిళలు, గ్రామస్తుల సహకారంతో ఈ కిట్లను ప్యాక్ చేశారు. వరద బాధితుల సహాయం కోసం తమ వంతుగా చేయూత అందించడానికి ముందుకు కదిలిన చింతలూరు యువతను పలువురు అభినందించారు.

పెరవలి : విజయవాడ బాధితులకు పెరవలి పంచాయతీ ఉప సర్పంచ్ కుక్కల సాయిబాబు ఆధ్వర్యంలో విజయవాడ పడమట సింగ్‌నగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. సిబ వల్లభనేని పవన్‌కిషోర్, సిబ్బందివీరవల్లి దుర్గా ప్రసాద్, కోళ్ళ గణేష్, కాకరపర్తి రాము, కదలి మురలి పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ "జిత్నే సమయ్ కాలోన్ ఉత్నేకా హై బయాజ్" ప్రారంభం

విశాలాంధ్ర - రాజమండ్రి : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్‌కు ముందు కస్టమర్లకు సులభంగా, సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. శ్రీరామ్ ఫైనాన్స్, ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లోని 304 శాఖల్లో 184 శాఖలు గోల్డ్ లోన్‌లను అందిస్తున్నాయి. క్యూ1 ఎఫ్ వై25 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం ఏయుఎం రూ.22,198.21 కోట్లు అందులో రూ.1,273.26 కోట్లు గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో నుండి వచ్చాయని శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎలిజబెత్ వెంకటరామన్ తెలిపారు. "కస్టమర్‌లతో మా పరస్పర చర్యల ద్వారా, కస్టమర్‌లు తమ విభిన్న ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్‌లను సాధారణ క్రెడిట్ రూపంలో ఉపయోగించడాన్ని తాము గమనించామన్నారు. అవసరాన్ని బట్టి బంగారాన్ని తాకట్టు పెట్టడం రీడీమ్ చేయడం వంటివి జరుగుతున్నాయని, ఈ ఫీచర్ చాలా కీలకమైనది, ముఖ్యంగా హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇది చాలా సహాయకారిగా ఉంటుందని చెప్పారు.

ఫుడ్‌పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి : ప్రత్తిపాడు జడ్జి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటన బాధాకరం అని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాడు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బుల్లెమ్మ అన్నారు. ఈ మేరకు నగర శివారులోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను శుక్రవారం ప్రత్తిపాడుకోర్టు ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జి బుల్లెమ్మ న్యాయవాదులతో కలిసి పరిశీలించారు. కార్యాలయంలో రికార్డులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టి, వసతి గృహం, వంటశాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు కోర్ట్ ప్యానల్ బోర్డు న్యాయవాదులు బుగత శివ, అవసరాల దేవి, బి మధు, మల్లేశ్వరరావు, శ్రీలక్ష్మీ, ఎస్బి ఎన్ రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

అరబిందో ఫార్మా పైప్ లైన్ తొలగించాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : తొండంగి మండలంలో నిర్మిస్తున్న అరబిందో ఫార్మా కంపెనీ సంబంధించి సముద్రంలోకి వేసిన పైపులైన్లు తొలగించాలని లేనిపక్షంలో తీవ్ర రూపంలో ఉద్యమం చేస్తామని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మత్స్యకార నాయకుడు పల్లేటి బాపన్న దొర తెలిపారు. శుక్రవారం ఆయన ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్ని కల ముందు సముద్ర తీరంలో వేసిన పైప్ లైన్లు తొలగించాలని ఉద్యమం చేపడితే ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అప్పటి అధికారులు తెలిపారని, ఎన్నికలు అయిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని తెలిపిన నేటికీ చర్యలు తీసుకోలేదని తెలిపారు. అరబిందో ఫార్మా పైప్ లైన్ పై జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి మత్స్యకార పెద్దలు తీసుకెళ్తామని అన్నారు. సముద్రంలో పైప్ లైన్ వల్ల మత్స్య సంపద నశించి పోవడం, బోట్లు పాడైపోవడం, వలలు చిరిగి పోవడం జరుగుతుందని బాపన్న దొర తెలియజేశారు. పైప్ లైన్లు తొలగించకపోతే కోనపాపేటకు చెందిన మత్స్యకారులు ఫార్మా కంపెనీ వద్దకు వెళ్లి పైపులైన్లు తొలగించడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై తమ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి మరోసారి తీసుకువెళ్తామన్నారు. అలాగే, రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు రావడంతో మెగా కుటుంబం నుండి సుమారు 10 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్‌కి ఇవ్వడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ ఒక్కరే ఆరు కోట్ల రూపాయలు తన సొంత నిధులు కేటాయించి ఇచ్చారని సందర్భంగా తెలిపారు. ప్రతిపక్ష వైసిపి నాయకులు వాళ్లు ఇంట్లో కూర్చొని విమర్శించడం మానుకొని సహాయ, సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని పవన్ కళ్యాణ్ సూచించారని బాపన్న దొర తెలిపారు. వైసిపి ఇప్పటికే భూస్థాపం అయిపోయిందని ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మా అధ్యక్షుడు రాష్ట్రానికే కాకుండా దేశానికే పెద్ద నాయకుడని, అదేవిధంగా సినీ యంత్రం గానికి కీలక హీరో అని అన్నారు. అటువంటి వ్యక్తి బయటకు వస్తే ఎంతో మంది అభిమానులు, ఆయన వెంట వస్తారని దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు నాయకులు, అధికారు లతో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి నూకరాజు, కారే బాబ్జి, దొంక సత్తిబాబు, కారే మహేష్, దేవుడు, ప్రకాష్, రాజు, నాగేష్, బుజ్జి, కుమార్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో కాలుష్యరహితం

విశాలాంధ్ర - అమలాపురం : కాలుష్యానికి ఇబ్బంది కాకుండా మట్టి విగ్రహాలని అందరూ ఉపయోగించాలని జనసేన నాయకులు లింగోలు పండు అన్నారు. స్థానిక మసీద్ సెంటర్ వద్ద శుక్రవారం అమలాపురం జనసేన పార్టీ, జానీ భాష సేవా సమితి. అధినేత షేక్ కరీముల్లా బాబా ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకొని హిందూ సోదరులకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ లీడర్ లింగోలు పండు మొహమ్మద్ బషీర్ మాట్లాడుతూ కాలుష్యానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఉపయోగించడం ఉత్తమం అన్నారు. జనసేన నాయకులు తిక్కా సరస్వతి, మొహమ్మద్ మహబూబ్ షరీఫ్, మునవర్, షఫీ, భాష, బాబులు, దూలం బుజ్జి, కొరసాల వీరబాబు. పవన్ మారుతి కేర్ సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - సీతానగరం: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలో బొబ్బిల్లంక గ్రామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వరరావు సందర్శించారు. వరద నిమిత్తం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని , సీజనల్ వ్యాధుల పై నిర్వహిస్తున్న ఇంటి ఇంటికి సర్వేను క్షేత్ర స్థాయి లో పరిశీలించి ప్రజలకు అందుతున్న సేవలు పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఅధికారి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో పాము, కుక్కకాటుల మందులతో సహా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం బొబ్బిల్లంక పి ఎచ్ సి సెంటర్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ చైతన్య, డాక్టర్ యేసు రాణి, ఎమ్‌పిఎచ్‌ఈఓవై రాయుడు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిస్తారని, కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డ్, 23వ వార్డు అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం పోషకాహార మహోత్సవాన్ని నిర్వహించారు. అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భావన రత్నకుమారి మాట్లాడుతూ తల్లి ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన ప్రసవ సమయం లో తల్లి చక్కటి ఆరోగ్యం కలిగి ఉంటుందన్నారు. బిడ్డకు తల్లిపాలు చక్కటి పోషకాలు అందిస్తాయని ఆరు నెలల పాటు తల్లిపాలు బిడ్డకు తప్పనిసరిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధికారి మమ్మీ, సూపర్వైజర్ లక్ష్మి , సూపర్వైజర్ ఉదయభాను, ప్రేమ్ కుమారి, నీలిమ,మణి,ఝాన్సీ రాణి, బాలింతలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్స్ ప్రాణాలు కాపాడిన నాగరాజు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నియోజకవర్గంలో రాత్రి సమయంలో నేషనల్ హైవేలో ఏ చిన్న రోడ్డు యాక్సిడెంట్ జరిగిన వెంటనే అక్కడకు చేరుకొని క్షతగాత్రులను వెంటనే అంబులెన్సుకు ఫోన్ చేసి దగ్గర ఉండి సహాయం చేస్తూ వాళ్ళకి అండగా ఉంటాడు హోంగార్డ్ నాగరాజు. ముమ్మిడివరం పోలీస్ స్టేషన్‌లో హోం గార్డ్ గా విధులు నిర్వహిస్తూ నేషనల్ హైవే పెట్రోలింగ్ పోలీస్ వాహనం డ్రైవింగ్ చేస్తూ అర్థరాత్రి సమయంలో జరిగే ప్రమాదాలపై సమాచారం వస్తే చాలు అధికారులుతో కలిసి ముందుంటాడు. ప్రమాద సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించి క్షతగాత్రులను ఆస్పత్రికి పంపించి వారి ప్రాణాలను కాపాడిన సందర్భాలు చాలా ఉన్నాయి. ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ కుమారుడు కారు ప్రమాదానికి గురైన సంఘటనలో చొరవ తీసుకొని నాగరాజు వారిని రక్షించాడు. గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఇద్దరు ఏఆర్ కానిస్టేబుల్స్‌ను నాగరాజు సకాలంలో ఆసుపత్రికి పంపించి వారి ప్రాణాలు కాపాడాడు. ఈ సందర్భంగా పలువురు హోంగార్డ్స్ నాగరాజును అభినందిస్తున్నారు.

ఇటుక బట్టి సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే బండారుకు బట్టీ సంఘం వినతి

విశాలాంధ్ర - కొత్తపేట : ఇటుక బట్టి సమస్యలను పరిష్కరించాలని ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ ఇటుక బట్టీ సంఘం ఎమ్మెల్యే బండారును శుక్రవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. గత వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలపై ఎన్నిసార్లు గోడు వినిపించినా పరిష్కార మార్గం చూపలేదని ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం అధికారం రావడంతో తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకం ఉందని అందుకే సమస్యలను బండారుకు విన్నవించామని బట్టీ సంఘం తెలిపింది. సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఎమ్మెల్యే సత్యానందరావును దుష్శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

యువనాయకులు బండారు సంజీవ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర - రావుల పాలెం : కొత్తపేట నియోజకవర్గం నుండి తీసుకెళ్లిన విజయవాడ వరద బాధితులకు అందించిన సాయాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తన యులు యువ నాయకులు బం డారు సంజీవ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. బియ్యం, వాటర్, పాలు, కూరగాయలు అందించడంపై చంద్రబాబు యువ నాయకులు సంజీవ్‌ను అభినందించారు.

పిట్టల వేమవరం అంగన్వాడీసెంటర్లో పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని పిట్టల వేమ వరం గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం గ్రామ సర్పంచ్ మంద హైమావతి చిన్న పౌష్టికాహార మాసోత్సవాలను ప్రారంభించారు. అంగన్వాడి సూపర్వైజర్ సరోజినీ పౌష్టికాహారం ఆవశ్యకతను పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ రుద్దరాజు పావని పడాల రామస్వామి రెడ్డి ఎం మాధవి అంగన్వాడీ సిబ్బంది తల్లులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య మహిళకు "గాయత్రివిద్యాసంస్థల' సాయం

విశాలాంధ్ర - రాజాన గరం : వృత్తిరిత్యా ఉపాధ్యా యునిగా విద్యార్థులకు పాఠాలు బోధించిన మహిళకు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలు సుకున్న గాయత్రి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఆమెకు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని కానవరం గ్రామానికి చెందిన గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ వివివిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం మహిళా ఉపాధ్యాయినిగా తమ విద్యాసంస్థల్లో సేవలు అందించిన కానవరం గ్రామానికి చెందిన ఓ మహిళ బోన్ క్యాన్సర్ తో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాయత్రి, కోరుకొండ మండలంలోని సృజన విద్యాసంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో రూ.70వేల అందించినట్లు చెప్పారు. విద్యాసంస్థల ప్రిన్సిపల్ దేవి బంగారం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - కాకినాడ : పిడిఎస్(రేషన్ బియ్యం) అక్రమ నిల్వలకు సంబంధించిన సమా

చారం మేరకు విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులతో కాకినాడ పట్టణము లో పళ్లంరాజు నగర్‌కు చెందిన బోనేపల్లి శ్రీనివాస్ వారి ఐరన్ షెడ్డు లో 132 బ్యాగులలో సుమారు 6,600 కేజీల పిడిఎస్ బియ్యంను గుర్తించారు. పిడిఎస్ బియ్యంను మాదుగుల అయ్యప్ప, తండ్రి చిన్న బ్బాయి, కాకినాడ వారు మోటార్ సైకిళ్లు, కార్డుదారుల నుంచి కొను గోలు చేసి సమీప ప్రాంతాలకు చెందిన చేప ల చెరువులకు అమ్ముతున్నారు. రూ.3,07,600 విలువ గల 6,600 కేజీల పిడిఎస్(రేషన్ బియ్యం)ను, ఒక్క తూకం యంత్రమును సివిల్ సప్లయ్స్ అధికారులు, కాకినాడ అర్బన్ వారు సీజ్ చేసి 6-ఎ క్రింద కేసు నమోదు చేసి , అక్రమ నిల్వ చేయుచున్న సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కోసం పోలీసు స్టేషన్‌కు సిఫారసు చేశారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్పీ కెవిఎస్ఎస్‌వి సుబ్బారెడ్డి, ఐపిఎస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతర నిఘా కొనసాగుతుందని, ఎవ్వరైనా చౌక బియ్యం కొనడం, అమ్మడం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రూ.1670 కోట్ల రైతు బకాయిలు చెల్లింపు

విశాలాంధ్ర - అనపర్తి : రాష్ట్రంలో అనేక సమస్యలు పేరుకుపోయిన పరిస్థితుల్లో గత ప్రభుత్వం రైతులకు బకాయి పడిన రూ.1670 కోట్లు రెండు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ 2014 -19 చంద్రబాబు హయాంలో చేసిన పనులకు గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు నిలుపు చేశారని తెలిపారు. జగన్ ప్రభుత్వం రూ. 95 వేల కోట్ల బిల్లులు బకాయి పెడితే కొందరు కాంట్రాక్టర్లు ఆత్మ హత్యకు పాలపడ్డారని ఇంత జరిగిన ఆనాడు నోరు విప్పిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు మూడు నెలల కాలానికే హడావుడి చేయడం తగదని అన్నారు.14, 15 ఆర్థిక సంఘ నిధులు స్థానిక సంస్థలకు జగన్ ప్రభుత్వం జమ చేయలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.1452 కోట్లు నేరుగా స్థానిక సంస్థలకు జమ చేసి వాటి గౌరవాన్ని కాపాడారని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. 21 నెలలుగా ఉన్న సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వానికి వారం రోజుల సమయం కూడా ఇవ్వకుండా జడ్పీ సమా వేశం నుండి ప్రజా ప్రతినిధులు వాకౌట్ చేయడం సమంజసం కాదని అన్నారు.అదే విధంగా ఉభయ గోదావరి జిల్లాల 34 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు కలెక్టర్లు సమావేశమై డెల్టా ఆధునీకరణకు సంబం ధించిన నివేదికలు రూపొందించాలని స్టేట్, సెంట్రల్ సహకారంతో డెల్టాను బాగు చేయకపోతే రానున్న రోజుల్లో రైతన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశంలో మాట్లాడారు.

గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు నిబంధనలు పాటించాలి : ఎస్సై

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: వినాయక చవితి పండుగను సాంప్రదాయం ప్రకారం నిర్వహించుకోవాలని ఉండ్రాజవరం ఎస్సై శ్రీనివాస రావు వినాయక మండప నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని చివటం, పాలంగి తదితర గ్రామాలలో ఆయన వినాయక మండపాలను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను కాలువలు, నదులలోకి తీసుకెళ్లవద్దని సూచించారు. పోలీసు నిబంధనలో పాటించాలని, ఉత్సవాలను ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం పిసి ముత్యాలు, మహిళా పోలీసు మేరీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని చివటం, ఉండ్రాజవరం గ్రామాలలో శుక్రవారం పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. ఉండ్రాజవరంలో అంగన్వాడీ సూపర్వైజర్ బాలసరస్వతి పోషకాహర విలువల గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యవంతులైన బిడ్డ లను ప్రసవించాలని, చిన్నారులు శక్తివంతులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులు, అంగన్వాడి సూపర్వైజర్లు ఎం భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు సూర్యకుమారి, సత్యవతి, ఎం ఎల్ హెచ్ పి కె విజయ కుమారి, విజయ, ఆశాలు ఏ సుజాత, కె విజయలక్ష్మి ఎస్ సంధ్యారాణి, అంగన్వాడీలు కే కే బేబీరాణి, సూర్య కుమారి, కే ప్రసన్న, కమల కుమారి, రత్నకుమారి పాల్గొన్నారు.

పంచాయతీలకు వరద సాయం అభినందనీయం

విశాలాంధ్ర - కరప : రాష్ట్రంలో వరద భారిన పడిన 400 పంచాయతీలకు ఒక్కొక్క దానికి లక్ష రూపాయలు చొప్పున మొత్తం నాలుగు కోట్లు విరాళాన్ని ప్రకటించిన ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అభినందనీయులని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీనియర్ జనసేన నాయకులు డాక్టర్ బొండ సూర్యరావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో కనీసం బ్లీచింగ్ కొనడానికి కూడా నిధులు లేవని గమనించి ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా తన సొంత నిధులు నాలుగు కోట్లు పంచాయతీలకు అందించడం హర్షనీయమని అన్నారు. ఆయన స్ఫూర్తితో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగస్తులు కూడా 14 కోట్ల 86 లక్షలు విరాళాలు ప్రకటించడం పవన్ కళ్యాణ్ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ నిధులతో పంచాయతీలలో బ్లీచింగ్ చల్లడం, సిబ్బందిని నియమించి రోడ్లు, డ్రైయిన్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించే అవకాశం పంచాయతీలు లభించింది అని అన్నారు. దీని వలన ఆయా గ్రామాలలో ఆరోగ్య పరిస్థితులు నెలకొంటాయని అన్నారు. అదేవిధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణకు ఒక్కొక్క కోటి రూపాయలు చొప్పున పవన్ కళ్యాణ్ విరాళంగా ప్రకటించారని అన్నారు. దీంతో ఆయన ఆరు కోట్ల రూపాయలు తన సొంత నిధులు విరాళంగా ప్రకటించారని తెలిపారు. ఆయన పిలుపుతో స్పందించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న జన సైనికులు స్పందించి ఎవరికి తోచిన విధంగా సహాయం అందించారని శాఖల ప్రభుత్వ అధికారులకి, స్వచ్ఛంధ సంస్థలు, సేవకులుకు డాక్టర్ బొండ సూర్యరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకడ వైస్ ప్రెసిడెంట్ నారాయుడు, కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, వైస్ ప్రెసిడెంట్ కొండేపూడి దొరబాబు, గోవిందు, సీనియర్ జనసేన నాయకులు కృష్ణ మూర్తి, ఆకుల శ్రీను పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పొల్యూషన్ సర్టిఫికెట్ మాత్రమే చెల్లుబాటు : డీటీఓ అశోక్

విశాలాంధ్ర - అమలాపురం : మోటార్ వాహ నాలకు ఆన్లైన్ ద్వారా

ఆథరైజ్డ్ పొల్యూషన్ సెంటర్ జారీ చేసిన పొల్యూషన్ సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవు తాయని ఇతర మేన్యువల్ పొల్యూషన్ సర్టిఫికెట్లు చెల్లు బాటు కాదని అమలాపురం డిటిఒ డి అశోక్ ప్రతాప్ రావు స్పష్టం చేశారు. కొంతమంది ఇంకా మేన్యువల్ సర్టిఫికెట్లుతో మోటార్ వాహనదారులను మోసం చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుని వారిపై క్రిమినల్ కేసు లు పెడతామని అశోక్ ప్రతాప్ రావు హెచ్చరించారు. మోటారు వాహన దారులు వాస్తవాలు గ్రహించి ఆన్లైన్ ద్వారా తమ మోటార్ వాహనాల పొల్యూషన్ సర్టిఫికెట్లు పొందాలని మాన్యువల్ సర్టిఫికెట్లుతో మోసం చేసే వారి మాయమాటలు నమ్మ వద్దని డిటిఒ సూచించారు. పక్కా ఆన్లైన్ పొల్యూషన్ సెంటర్‌లోనే సర్టిఫికేట్‌లు పొంది నిర్దిష్టంగా తమ రిజిస్ట్రేషన్ల చేయించుకోవాలన్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్స్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఆన్లైన్ పొందకుంటే భవిష్యత్తులో ప్రమాదవ సాత్తు జరిగే ఎలాంటి క్లైములు చెల్లవని. దానివల్ల ఆయా కుటుంబాలు నష్టపోతాయని అశోక్ ప్రతాప్ రావు పేర్కొన్నారు. అందరూ వాస్తవాలు గ్రహించి ఆన్లైన్ పొల్యూషన్ సర్టిఫికెట్లు పొంది జాగ్రత్త పడాలని కోరారు. మాన్యువల్ పొల్యూషన్ సర్టిఫికెట్లుతో మోసం చేసే వారి సమాచారం ఇస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీటీఓ అశోక్ ప్రతాప్ రావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బావి ఇంజనీర్లు దుర్మరణం

- చెల్లాచెదురైన శరీర భాగాలు
- శోకసంద్రంలో స్నేహితులు,కుటుంబ సభ్యులు
- ర్యాలీ చేపట్టిన స్నేహితులు

విశాలాంధ్ర - రాజానగరం : తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం లోని దివాన్ చెరువు జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బిటెక్ విద్యార్థులు దుర్మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం శ్రీకాకుళానికి చెందిన రోనంకి ప్రవీణ్ కుమార్ (20),పల్నాడు జిల్లాకు చెందిన చింతా కార్తీక్ (19) ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు ద్విచక్ర వాహనంపై దివాన్ చెరువు వెళుతుండగా అదే మార్గంలో వెనుక నుండి వస్తున్న బొగ్గు లోడ్ లారీ బలంగా ఢీకొని వారి ద్దరిపై నుండి వెళ్లి కొంత దూరం ఈడ్చుకెళ్లినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో మృతులు శరీర భాగాలు విడిపోవడంతో పాటు చల్లచెదురుగా పడిపోయాయన్నారు. విషయం తెలుసుకున్న బొమ్మూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థుల ఫోన్లు ఆధారంగా వారిని గుర్తించారు. మృతులు మండలంలోని గైట్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు చెప్పారు. పంచనామా, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విగత జీవులుగా పడి ఉన్న మృతులను చూసిన స్నేహితులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.వారు స్నేహితులు కళాశాల వరకు రెండు అంబులెన్సులతో దారి పొడవునా పూలమాలలు వేస్తూ ర్యాలీ చేపట్టి తమ మిత్రులకు కన్నీటి వీడ్కోలు పలికారు. సంఘటన చూసిన అందరి హృదయాలు కంట తడిపెట్టించాయి.

వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - భీమవరం : వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ చదలవాడ నాగరాణి శుభాకాంక్షలు తెలియజేశారు. అధిక వర్షాలు, వరదలు కారణంగా ఇబ్బంది పడిన జిల్లా ప్రజలు విఘ్నేశ్వరుడు ఆశీస్సు లతో విఘ్నాలు తొలగి పాడి, పంటలతో, సుఖశాంతులతో సుభిక్షం గా , ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

విశాలాంధ్ర - ప్రతినిధి-ఏలూరు : జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో వినా యక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్యన పాడి పంటలతో పండ గను పిల్ల పాపలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి విజయం చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతా వరణంలో జరుపుకొని,మత సామరస్యం కొనసాగించాలని సూచించారు.

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో తలపెట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి విఘ్నాలు లేకుండా జిల్లా ప్రజల జీవితాల్లో సుఖ:సంతోషాలు వెల్లి విరియాలన్నారు. తాగునీటి సరఫరా, పారిశు ధ్య నిర్వహణలో ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపిన జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగులకు, కార్మికులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో నిలుపుదామని పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

మట్టి వినాయకుని ప్రతిమలని పూజించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని ప్రతిమలని పూజలో వాడాలని దేవరపల్లి పరమేశు బయోటెక్ మొక్క జొన్న ఫ్యాక్టరీ ఎండి తేతల ఉపేంద్ర రెడ్డి పేర్కొన్నారు. దేవరపల్లిలో శు క్రవారం పెదసనగట్టి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెదసనగంటి సాయిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహాలను ఉపేంద్ర రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పర్యావరణంను రక్షించవలసిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు . మట్టి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేస్తున్న పెదసనగట్టి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెదసనగంటి సాయిబాబును అభినందించారు. అయ్యప్ప గురు స్వామి తీగల బలరామయ్య మాట్లాడుతూ పెదసనగట్టి ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందించారు పెదసనగట్టి ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ పెదసనగంటి సాయిబాబు మాట్లాడుతూ 2012 నుండి తమ తండ్రి పదసనగట్టి సూర్యనారాయణ తల్లి లక్ష్మీకాంతం పేరున ట్రస్ట్ ఏర్పాటు చేశామని ఆ ట్రస్టు ద్వారా 2012 నుండి సంక్రాంతి రోజున పేదలకు వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు .

దాతల సేవలు మరువలేవి : మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర - నూజివీడు టౌన్: ప్రకృతి వైపరీత్యాల సమ యంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛం దంగా ముందుకొచ్చి సహకారం అందించడం మరువలేనిదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. వరద బాధితుల సహాయార్థం తాడిగడప మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆగిరపల్లి మండలం చిన ఆగిరపల్లి గ్రామానికి చెందిన పి, అమృత్ కుమార్ రూ.లక్ష చెక్కును,నూజివీడు పట్టణంలోని లలిత జ్యూ యలరీ సంస్థ వారు రూ.50వేలను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వాలు ఎంత సహా యక కార్యక్రమాలు చేసినా, సహాయక కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలుకు స్వ చ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గణనాథుని సూక్ష్మ బంగారు ఉయ్యాల మండపం రూపకల్పన

విశాలాంధ్ర - పెద్దాపురం : గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని పెద్దాపురం పట్టణ బం గారు శిల్పి తాళాబత్తుల సాయి సూక్ష్మ ఉయ్యాల రూపొందించారు. రోజుకు గంట వ్యవధి చొప్పున గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ అవార్డు గ్రహీత, గణనాధుడు సూక్ష్మ ఉయ్యాల మండపం ఐదు రోజుల్లో రోజ్ మండపంలో 50 మిల్లీ గ్రాముల బంగా రంతో గణనాధుడు ఉయ్యాల మండపాన్ని తయారుచేసి అందరి మన్ననలు పొందుతున్నారు.

ఉచితంగా పత్రి పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : హిందూ పండుగలకు పత్రులను ఉచితంగా అందిస్తూ సేవాత త్వాన్ని చాటుకుంటున్నాడు జగ్గంపేటకు చెందిన పాలిక అప్పారావు. అతను స్వతహాగా కూలి పని చేసుకునే వ్యక్తి. అయితే హిందూ పండుగలు చేసుకునే వారికి పత్రులను, అలాగే కార్తీక మాసంలో అరటి బొందలను అందిం చాలని నిర్ణయించుకున్నాడు. గత 18 ఏళ్లుగా ఇలా సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. వినాయక చవితిని పురస్కరించుకుని అనేకమంది పత్రులను అమ్ముకుంటారు. కానీ అతను ప్రకృతిలో లభించే ఆ పత్రులను వినాయక చవితి చేసుకునే వారి ఇంటింటికీ తీసుకుని వెళ్లి ఉచితంగా అందించాడు. అలాగే జగ్గంపేట పట్టణంలో వీధి వీధిన నిలిపే వినాయక మండ పాలకు పత్రులను పంపిణీ చేశాడు. అతన్ని పలువురు అభినందిస్తున్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు ఆర్ఎస్

విశాలాంధ్ర - అమలాపురం : ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు రుద్రరాజు సత్యనా రాయణ రాజు (98) శుక్రవారం మలికి పురం మండలం చిం చినాడలో మరణిం చారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు సంతానం రుద్రరాజు, సత్యనారాయణ రాజు అంటే ఉభయ గోదావరి జిల్లాలో తెలియని వాళ్ళు ఉండరు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా చించినాడలో ఒక భూస్వామ్య కుటుంబంలో పుట్టి కడవరకు పేదలు, దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికై పనిచేసిన ఆదర్శ కమ్యూనిస్టు ఆర్ఎస్ అని సీపీఎం పార్టీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు అన్నారు. ఆయన మరణానికి సీపీఎం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. చించి నాద గ్రామంలో ఆర్ఎస్ అంతిమ యాత్రలో పాల్గొన్న సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుగా మారిన మనిషి కమ్యూ నిస్టు గానే మరణించారని, ఎన్నో హత్యా ప్రయత్నాలకు ఎదురొడ్డి నిలబడ్డారని సుమారు 13 సంవత్సరాలు చించినాడ సర్పంచిగా, ఎమ్మెల్యేగా, సిపిఎం శాసనసభాపక్ష ఉప నాయకుడిగా, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా, వీరోచిత చించినాడ భూ పోరాట యోధుడిగా, ఆదివాసి హక్కుల యోధుడిగా, రైతు, కూలి, కార్మిక ఇతర ప్రజాసంఘాల నాయకుడిగా, మార్గదర్శిగా సుమారు మూడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినా ఎక్కడా ఆత్మస్థైర్యాన్ని కోల్పో కుండా నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంత విస్తరణ కోసం జీవితాంతం పోరాడిన మహా యోధుడని ఈ సందర్భంగా ఆయను కొనియాడారు. అంతిమయాత్రలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్, పీతల రామచంద్రరావు, నాయకులు సిహెచ్ సూర్యప్రకాశరావు, కందికట్ల గిరిజా, బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామ్మూర్తి, పర్వతాలు పోలమూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు విరాళం

విశాలాంధ్ర - అమలాపురం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ కోన సీమ జిల్లా ఆంధ్రప్రభ బ్యూరో ఇన్ చార్జ్ మందేల నాగ వెంకట ప్రసాద్ (బాబీ)రూ. 50వేల విరాళం అంద జేశారు. ఈ మేరకు ఆయన శుక్ర వారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ను కలిసి చెక్కును అందించారు . కలెక్టర్ వారిని అభినందించారు.

జిల్లా కేంద్ర కారాగారం సందర్శన

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ శుక్రవారం స్థానిక జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ కారాగారంలో ఖైదీలకు అంది స్తున్న వసతుల పైన సమీక్షించినట్టు తెలిపారు. ఆహార పదార్థాలను నాణ్యత పరిసరాల పరిశుభ్రత,వారికి అందిస్తున్న వైద్య సదుపాయాలను ఖైదీలను అడిగి తెలుసుకోన్నామని తెలియజేశారు. ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత సేవల పైన వివరించడం జరిగిందని. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎల్ఈడి సి ద్వారా ఖైదీలకు మెరుగైన ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కారాగార సూపరింటెండెంట్ సి. హెచ్.ఆర్.వి.యస్.స్వామి, ఎల్ఈడి సి చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మునీశ్వరరావు, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మధు జైలర్లు శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో చవితి సందడి

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలో వినాయక చవితి సందడి మొదలైంది. నేడు చవితిని పురస్కరించుకుని మండల కేంద్రమైన జగ్గంపేట మెయిన్ రోడ్డు శుక్రవారం సందడి నెలకొనడంతో ట్రాఫిక్తో జనం పలు ఇబ్బందులు పడ్డారు. నేడు వినాయక చవితి సందర్భంగా పరిసర ప్రాంతాల ప్రజలు జగ్గంపేట వచ్చి వినాయక విగ్రహాలు, పూజా సామాగ్రి కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. వినాయక ప్రతిమలు 1- 12 అడుగుల వరకు అమ్మకాలు సాగాయి. అయితే వీటి రెట్లు వింటుంటే కమిటీ కుర్రోళ్ళు షాక్ తింటున్నారు. 1000 నుంచి సుమారు 15 వేల వరకు పలుకు బడి పలుకుతుంది. అయితే ఇదిలా ఉండగా విగ్ర హాలను పోటీ పడి మరీ భారీ పొడవు విగ్రహాలను కొనుగోలు చేసి జగ్గంపేట మీదుగా భారీ వాహ నాల్లో తీసుకెళ్ళారు. దీంతో వాహనాలు మలుపులు తిరగలేక గంటల తరబడి వాహనాలు నిలిచిపో వడంతో ట్రాఫిక్కి తీవ్ర అంతరాయం ఏర్పడు తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసులు శుక్ర వారం ఉదయం నుంచి సెంటర్లో బందోబస్తు నిర్వహిస్తున్నారు. రోడ్కి ఇరువైపులా చవితికి సం బంధించి దండలు, పత్రిలు, వగైరా విక్రయిస్తు టుంటే వాటి కోసం వాహనదారులు రోడ్ పైనే వాహనాలు నిలిపి కొనుగోలు చేయడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది.